మద్రాసు రేసులు
1946-47
ఫిబ్రవరి మీటింగు
22-2-47 శనివారము
రాంనాడ్ కప్

ఆంధ్రపత్రిక.

316721

The Andhra Patrika, Madras | Regd No 1118 Vol 33 FRIDAY 21st FEBRUARY 1947 No 274 వెల ఒకఅణా | Founder: K. Nageswara Rao

అ వ్వ ర్త న ము
ఫ్యాన్సీ బిస్కెట్ కార్టూనులలో అమెరికన్ సాటైరీ బిస్కెట్లు తయారు చేయు జాబితా ఇచ్చిన వారాయుడు.
Satya Charan Dutt, Manufacturer and dealer in Biscuits, Confectioneries & Stationeries, 99 3, Canning Street, Calcutta. Phone B. B. 5500.

బ్రిటిషుప్రభుత్వ ప్రకటనపై లండన్, ఢిల్లీవర్గాల వదంతులు

పరిహారం పుచ్చుకొని మరొక ప్రాంతానికి వెళ్లవచ్చు

అధికసంఖ్యాకులు ప్రతికూలంగా ఉన్నరాష్ట్రంలో అల్పసంఖ్యాకులకు గాంధిజీ హితవు

బ్రహ్మపూరు, ఫిబ్రవరి 19: త్రిపురా జిల్లాలోని అబూనిబూరులో నిన్న సాయంకాల ప్రార్థనానంతరము గాంధిజీ విలేకరులు ప్రసంగించుచు కొందరు అడిగిన ప్రశ్నలకు సమాధానములు చెప్పెను. ప్రార్థనకు పూర్వము కీర్తనకారులు గొంతెత్తి భజన సంకీర్తనము ఒక గంటసేపు చేసిరి. గాంధి మహాత్ముడికి పెట్టబోయేదేగా యీ క్రింది ప్రశ్న వేయబడెను.

అల్పసంఖ్యాక సంఘమువారు అనగా హిందువులు సంక్షోభము జరిగిన ప్రాంతంలోనుండి వెడలిపోయి పక్షమందు వారికి తగిన నష్టపరిహారమును అధిక సంఖ్యాకసంఘము వారుగాని, ముస్లిం లీగు ప్రభుత్వమువారుగాని యిచ్చుట కంగీకరించిన పక్షమందు అల్పసంఖ్యాక సంఘమువారు (హిందువులు) ఆయా ప్రాంతములను ఖాళీచేసి వెళ్లిపోవుట యుక్తమని మీరు ఆమోదించెదరా?

పై ప్రశ్నకు మహాత్ముడు తన ప్రార్థనానంతర ప్రసంగములో యిట్లు సమాధానమొసంగెను.

అధికసంఖ్యాక సంఘమువారిని ప్రభుత్వమువారు బలాత్కరించి లొంగదీయుట యుక్తముకాదు. అల్పసంఖ్యాక సంఘమువారిని రక్షించునిమిత్తమై ప్రభుత్వమువారు కత్తులు చేతబట్టి తమశక్తి చూపించుట కూడ అయుక్తమే.

అహింసా ధర్మసూత్రము గురించి పై చెప్పిన ప్రశ్నలోని అంశమును కేవలము చిమ్మచీకటిగా నున్న అనియమము అన్ని రాష్ట్రములకు వర్తించునట్లు అల్పసంఖ్యాక వర్గమువారు అన్న హిందువులు కనుక, మరి ముస్లీములు కనుక సమానంగానే వర్తించును. అల్పసంఖ్యాకసంఘమువారు అనండి మేము దుష్టపాలని అధిక సంఖ్యాక సంఘమువారు యెవరు తిరిగి యెడల నిర్మూలమొనర్చుటకు ఏమిచేయగలరు? రామభజనచేయుడంగాని, చప్పటుకొట్టుచు భజనచేయుడంగాని మేము సహింపజాలమని అధిక సంఖ్యాకసంఘమువారు వారించే యెడలను, రాముడనగా ఒక ప్రత్యేకవ్యక్తి కాదనియు, రాముడనగా భగవంతుడే యనియు, అట్టి ధ్యానమునకు చప్పటుకొట్టుచూ భజనచేయడంలో మంచి ప్రభావము కలదనే హిందువులు నమ్ముచున్నారనియు చెప్పినప్పటికి అధిక సంఖ్యాక సంఘమువారు వినరని మనుచరు పక్షు అనకోండి అట్టి సందర్భములో తగిన నష్టపరిహారమును యిచ్చియేడల, అల్పసంఖ్యాక సంఘమువారు ఆ ప్రాంతమును విడిచి వెళ్లిపోవలెనని సలహా యిచ్చుటకు నే నెంతమాత్రము సంకోచించను. నేను అహింసాధర్మసూత్రమునే అనుసరించి పై చెప్పిన పద్ధతికి అంగీకరించుచున్నాను.

లార్డ్ వేవెల్ స్థానే మవుంట్ బాటెన్‌ను వైస్రాయిగా నియమించే సూచన

సంవత్సర లోపుగా భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం ఇస్తారా?

లండన్, ఫిబ్రవరి 19: వైస్రాయిపదవినుండి విరమించుకొని స్వదేశానికి రావలసిందిగా లార్డు వేవెలుకు బ్రిటిషు ప్రభుత్వం త్వరలోనే ఉత్తర్వులు పంపవచ్చునీ రేపు కామన్సుసభలో భారతస్వాతంత్ర్య సమస్యపై బ్రిటిషుప్రధాని అత్యంత ప్రధానమైన ఒక ప్రకటన చేస్తాడనీ, యిక్కడి అధికారవర్గాలద్వారా తెలుస్తోంది. అట్లీ ప్రకటనతోపాటు రేపు బ్రిటిషుప్రభుత్వ శ్వేతపత్రంగూడా వెలువడవచ్చు. భారతదేశంనుంచి వైదొలగడానికి బ్రిటిషుప్రభుత్వం తయారవుతోందని, బహుశః ఒక సంవత్సరంలోగా భారతదేశం సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని పొందడానికి అవకాశమిచ్చే ఒక పథకాన్ని గూడా రేపు బ్రిటిషు ప్రభుత్వం ప్రకటించ వచ్చని యిక్కడి అభిజ్ఞులు ఊహించగానల చేస్తున్నారు. ఒక నిర్ణీత గడువులోపల భారతదేశంనుంచి మేము వైదొలగిపోతామని గూడ బ్రిటిషుప్రభుత్వం ప్రకటించడానికి అవకాశం లేకపోలేదని అంటున్నారు." అని ఎ. పి. ఎ. విలేఖరి వ్రాస్తున్నాడు.

ఇటీవల భారత రాజకీయాల్లో నూతనంగా సంభవించిన విషమ స్థితి ఫలితంగానే వేవెలును యింటికి పిలిపించడం జరుగుతోందని, ఆయనస్థానే వైస్రాయిగా లార్డు మౌంటుబాటెన్ నియమింపబడవచ్చునని తెలుస్తోంది.

వైస్రాయి పదవినుండి విరమించుకొని స్వదేశానికి రావలసిందిగా ఫీల్డుమార్షల్ లార్డు వేవెలుకు బ్రిటిషు ప్రభుత్వం త్వరలోనే తాఖీదు పంపవచ్చని యిక్కడి అధికార వర్గాలద్వారా తెలుస్తోంది. కాని యీవార్త అధికారిక్యా ధృవపడ వప్పటికి యిక్కడి రాజకీయ ప్రపంచమంతా తీవ్రదోలనలలో నిమగ్నమైయుంది. భారత సమస్యట్ల బ్రిటిషు ప్రభుత్వ నిధానమేమిటా అని యింగ్లీషువారు ఆత్రుతతోనో ఎదురు చూస్తున్నారు. [illegible] లార్డు వేవెల్ బ్రిటిషు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాడు. తత్ఫలితంగా భారత ప్రతిష్ఠంభన అంత మొందించే మార్గాన్వేషణకై బ్రిటిషు ప్రభుత్వం అనేకపార్శ్వ సమాలోచనలు సాగించింది. ప్రభుత్వం లోంచి లీగు వైదొలగిపోతే మేమే

(2-వ పేజీ చూడుడు)

కెయిరోనుంచి బ్రిటిష్ సేనల ఖాళీ

కెయిరో, ఫిబ్రవరి 19: కెయిరో నగరంనుంచి బ్రిటిషువారు ఖాళీ చేయడం మార్చి 31-వ తేదీలోపు సమాప్తమవుతుందని బ్రిటిషు మిలిటరీ అధికారులు ఈరోజు ప్రభుత్వానికి తెలియజేశారు. నగర మధ్యంలోనున్న బారకాసులనుంచి బ్రిటిష్ సేనలు ఆ తేదీకి పూర్తిగా ఖాళీచేస్తేనన్నమాట.

ఆస్ట్రియాలో జర్మన్ ఆస్తి

లండన్, ఫిబ్రవరి 19: ఆస్ట్రియాలోని జర్మన్ ఆస్తులను నాల్గు అగ్రరాజ్యాల మధ్య ఏవిధంగా పంచుకోవలెననే సమస్యపై అగ్రరాజ్య విదేశమంత్రుల ప్రతినిధుల మధ్య ఏకాభిప్రాయం కుదరలేదు. ఈ ప్రధాన సమస్యను ఆర్థికసంఘం వారి సిఫార్సుకు పంపారు. వచ్చే సోమవారం లోపుగా ఈ విషయమై నిషేధాజ్ఞ అందవలసి వుంటుంది. రాయిటర్.

పంజాబులో 24 తేదీనలీగ్ హర్తాల్

రాష్ట్రముస్లింలీగ్ ఆజ్ఞాపన

లాహోరు, ఫిబ్రవరి 18: ముస్లీంలీగులో రాజీకి పంజాబు ప్రభుత్వం కొన్ని ఎదురు ప్రతిపాదనలు చేసినట్లు తెలుస్తున్నది. నిషేధాజ్ఞలను మొత్తం ఒకేసారిగాక, కొద్దికొద్దిగా కొన్నికొన్ని జిల్లాలలో ఉపసంహరించడానికి మాత్రమే ప్రభుత్వం ఇష్టపడుతున్నట్లు కనిపిస్తున్నది. రాష్ట్రాలలోని కొన్ని భాగాలలో నిషేధాజ్ఞలు యథాప్రకారంగా వుంటవన్నమాట. కేంద్ర ప్రభుత్వ ఆరోగ్యశాఖామంత్రి గజన్‌ఫరు [illegible] ఇక్కడనుండి నిన్ననే ఢిల్లీకి ప్రయాణమై వెళ్లవలసింది. [illegible] రోజుకోజు [illegible] ఇస్తుండడం [illegible] ఖ్వాజా నాజిముద్దీన్ [illegible] పంజాబుప్రధానితో సంప్రతించిన తర్వాత, ప్రధాని మంత్రివర్గచర్చ జరిపాడు.

ప్రదర్శనలను అణచివేయడానికి ప్రభుత్వ సేనలు పైన కాల్పులు జరపకుండా ఈసేపటికి ఏవర్గ తీసుకున్నదీ వివరాలు తెలియడంలేదు.

24-వ తేదీన హర్తాల్

ఫిబ్రవరి 24-వ తేదీనో పంజాబులో ఉద్యమం ప్రారంభమై ఒక [illegible] జరుగుతుంది కాబట్టి, ఆ తేదీన రాష్ట్రంలోటా హర్తాల్ జరగవలసిందని ముస్లిములకు రాష్ట్రలీగు సంఘం ఆదేశిస్తున్నది. ఇరవై మంది ముస్లిం లీగు ప్రదర్శకులు సహారన్‌పూర్ జైలును నోఖుల్‌పూర్ జైళ్ళ నేమను సమీపంలో ఆపివేశారు.

రాజీ షరతులు

లాహోరు, ఫిబ్రవరి 18: సెంట్రల్ అసెంబ్లీ సభ్యులను, ఆల్ ఇండియా ముస్లిం లీగ్ కౌన్సిల్ ఆఫ్ అక్షన్ సభ్యులను నవాబ్ ఖ్వాజా నాజిముద్దీన్ వారు నేడుదయం గవర్నరుగారిని కలుసుకొని గంటన్నర సేపు చర్చలాడారు. ప్రస్తుత పంజాబు పరిస్థితిని వారు చర్చించినట్లు తెలియుచున్నది.

ఖ్వాజా నజీముద్దీన్ గారు పంజాబ్ ప్రభుత్వానికి పంజాబు ప్రీమియర్ ముస్లింలీగ్ నాయకుడు ప్రధానితోనూ సంప్రతించిన తర్వాత, ప్రధాని మంత్రివర్గచర్చ జరిపాడు.

ప్రదర్శనలను అణచివేయడానికి ప్రభుత్వ సేనలు పైన కాల్పులు జరపకుండా ఈసేపటికి ఏవర్గ తీసుకున్నదీ వివరాలు తెలియడంలేదు.

24-వ తేదీన హర్తాల్

ఫిబ్రవరి 24-వ తేదీనో పంజాబులో ఉద్యమం ప్రారంభమై ఒక [illegible] జరుగుతుంది కాబట్టి, ఆ తేదీన రాష్ట్రంలోటా హర్తాల్ జరగవలసిందని ముస్లిములకు రాష్ట్రలీగు సంఘం ఆదేశిస్తున్నది. ఇరవై మంది ముస్లిం లీగు ప్రదర్శకులు సహారన్‌పూర్ జైలును నోఖుల్‌పూర్ జైళ్ళ నేమను సమీపంలో ఆపివేశారు.

రాజీ షరతులు

లాహోరు, ఫిబ్రవరి 18: సెంట్రల్ అసెంబ్లీ సభ్యులను, ఆల్ ఇండియా ముస్లిం లీగ్ కౌన్సిల్ ఆఫ్ అక్షన్ సభ్యులను నవాబ్ ఖ్వాజా నాజిముద్దీన్ వారు నేడుదయం గవర్నరుగారిని కలుసుకొని గంటన్నర సేపు చర్చలాడారు. ప్రస్తుత పంజాబు పరిస్థితిని వారు చర్చించినట్లు తెలియుచున్నది.

ఖ్వాజా నజీముద్దీన్ గారు పంజాబ్ ప్రభుత్వానికి పంజాబు ప్రీమియర్ ముస్లింలీగ్ నాయకుడు ప్రధానితోనూ సంప్రతించిన తర్వాత, ప్రధాని మంత్రివర్గచర్చ జరిపాడు.

మీ ఫ్లాష్‌లైటును
అసలయిన
EVEREADY
-TRADE MARK
ఎవరెడి సెల్సు, బల్బులతో
మరల నింపుడు.



-అవి చాలకాలము మనును!
NATIONAL CARBON COMPANY (INDIA) LTD.
CALCUTTA, BOMBAY, DELHI, MADRAS.
Copyright-N.C.C. (India) Ltd. N.A.S. 210-8

బెంగాల్ ప్రధానికి మెనారిటీ రక్షణబోర్డు హెచ్చరిక

కలకత్తా, ఫిబ్రవరి 19: బెంగాల్ ప్రభుత్వమువారు బీహార్ ముస్లిమ్ శరణార్థులను ఒకసారి లోపుగా తిరిగి బీహారు పంపివేయుని యెడల హిందూ-సిక్కు మైనారిటీ బోర్డువారు యితర రాష్ట్రాల నుండి హిందువులను సిక్కులను తీసికొని వచ్చి వారికి బెంగాలులో స్థిరనివాసములు కల్పించెదరని, మొదట 5 లక్షలమందిని తెచ్చెదరని త్రోత్తగా స్థాపింపబడిన హిందూ-సిక్కు మైనారిటీబోర్డు కార్యదర్శి వర్ధనువారు తీర్మానించిరి.

సదరు బోర్డు బెంగాల్‌శాఖ కార్యదర్శి నేటి సాయంకాలము ఈ క్రింది ప్రకటన గావించెను:— బెంగాల్ ప్రభుత్వమువారు ఒకలక్ష 50 వేలమంది బీహారు ముస్లిమ్ శరణార్థులకు బంగదేశ పశ్చిమభాగమున స్థిరనివాసములు కల్పించిరి. బెంగాల్ ప్రభుత్వమువారి ఈ చర్యను మైనారిటీబోర్డు వారు ఖండించుచు ఈ శరణార్థులను తిరిగి బీహారు పంపివేయవలెనని బెంగాల్ ప్రభుత్వమును కోరుచున్నాడు. వారిట్లు చేయనియెడల తూర్పు బంగాళములో, అచ్చట స్థిరనివాసములు కల్పించు విషయమున మనవహక్కులకల్పనకు నుపద్వారాలు స్థాపింపబడును. మైనారిటీల బోర్డువారు యిప్పుడు మాస్టర్ తారాసింగు, జ్ఞాని కర్తార్ సింగు మున్నగు సిక్కు నాయకులతోను, హిందూ నాయకులతోగూడ సమాలోచనలు జరుపుచున్నారు. త్వరలో ఉద్యమము ప్రారంభించుటకుగాను వారి నిర్ణయమునకై వేచియున్నారు." హిందూ సిక్కు మైనారిటీబోర్డు బెంగాల్‌శాఖ బెంగాల్ హిందూ మహాసభాధ్యక్షుడగు శ్రీ ఎన్. సి. ఘటర్జీగారి అధ్యక్షతను నిన్న స్థాపింపబడింది. జిల్లాశాఖను యేర్పరచు అధికారము డా॥ శ్యామప్రసాదముఖర్జీ గారికి కొప్పగింపబడినది. ఎ. ప్రె

"కాంగ్రెసు పట్టుదలమత విద్వేషాలను హెచ్చించును

సుహ్రావర్దీగారి హెచ్చరిక

కలకత్తా, ఫిబ్రవరి 20: బెంగాలు ప్రధాని సుహ్రావర్దీగారు నేటిరాత్రి ఢిల్లీ ఎక్స్‌ప్రెసు మీద పాట్నాకు పోవుచున్నారు. ఆచట బీహారు ప్రధానితో బీహారునుంచి బెంగాలుకు పారిపోయి వచ్చిన శరణార్థులవిషయమై చర్చించుచు, వారిని తిరిగి బీహారు రాష్ట్రమునకు పంపివారికి తిరిగి తమనోటిపొలములను నివాసస్థలములను కల్పించుటకు బీహారు ప్రభుత్వము ఏమి చేయవలసినదో చర్చించుటకు సుహ్రావర్దీగారు పాట్నా పోవుచున్నారు.

హోనాయ్ ఆక్రమణ

పారిస్, ఫిబ్రవరి 19: హానాయ్ నగరం వైపు పీటోనాం ప్రాంతాన్ని ఫ్రెంచివీరులు ఆక్రమించినదని ఫ్రాన్సు ప్రెస్ ఏజెన్సీ వార్త తెలుపుచున్నది. [illegible] పీటోనాం పనికులు [illegible] సంగనుండా పారిపోయినారట.

ఢిల్లీకి బొంబాయి గవర్నర్ రాక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19: ఇటీవల కొంతకాలంనాటు [illegible] ప్రతినిధిగా స్థిరపరిచిన బొంబాయి గవర్నర్ సర్ జాన్ కాస్టెల్ రేపు వైస్రాయి సమక్షమైయున్న ఫెలిసిటేషన్ [illegible] ఢిల్లీ వస్తారని అనుకుంటున్నారు.

పాస్‌పోర్టుల నిరాకరణ

దక్షిణాఫ్రికా భారతీయులఉద్యమం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19: ట్రాన్స్‌వాల్ భారతీయకాంగ్రెసు సంయుక్త కార్యదర్శులు డా॥ వల్లభాయి జి. పటేల్, [illegible] ఎ. ఎ. సి. హామీ, కచాలియా గారలు తమ అధ్యక్షుడు దామోదరానికి, [illegible] గారికి ఆఫ్రికాప్రభుత్వం పాస్‌పోర్టులు నిరాకరించినందుకు దేశమంతటా ఉద్యమాన్ని ప్రారంభించి, ఆత్మపరిపాలనకు [illegible] డానికి తాము సంకల్పించినట్లు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూకు కేబుల్‌వార్త పంపినట్లు తెలుస్తున్నది.

కాంగ్రెసు తాత్కాలిక ప్రభుత్వాలోంచి వైదొలగగూడదు

డా॥ బి ఎస్. మూంజీ అభిప్రాయం

అహమ్మదాబాద్, ఫిబ్రవరి 19: నేడిక్కడ జరిగిన వత్తిళ్ళ ప్రతినిధుల సమావేశంలో హిందూ మహాసభ ఉపాధ్యక్షుడైన డా॥ బి. ఎస్. మూంజీగారు ఉపన్యసిస్తూ ఇలా అన్నారు: ఏమి జరిగినప్పటికీ కాంగ్రెసు తాత్కాలిక ప్రభుత్వాన్ని వదిలిపెట్టకూడదు. తాత్కాలిక ప్రభుత్వం లోనే ఉండి పోరాటం సాగించాలి. కాంగ్రెసు కేంద్ర ప్రభుత్వంలోంచి వైదొలగినట్లయితే, ప్రభుత్వాధికారం అంతా పూర్తిగా ముస్లీంలీగు హస్తగతమౌతుంది; యావద్భారతదేశాన్ని లీగు పాకిస్తాన్‌లాగా పరిపాలించడం మొదలెడుతుంది.

హిందూ మహాసభకూ కాంగ్రెసుకూ కొన్ని ప్రధాన విషయాలలో అభిప్రాయ భేదాలున్నవి; అయినప్పటికీ కాంతిరక్షణకై హిందూమహాసభ కాంగ్రెసుతో స్నేహపూర్వకంగా సహకరించుకొనుచున్నది.

హిందూమహాసభ అధికారంలోకి వచ్చినట్లయితే, నానాజాతి సమితి విధించిన సూత్రాలనుసరించే అల్పసంఖ్యాక వర్గాల హక్కులను రక్షిస్తుంది. అయితే ఈ సూత్రాలను స్వప్నంగా సవరించడం అవసరం కాకపోవచ్చును."

బెంగాలు-బీహారు ప్రధానుల సంప్రతింపులు

కలకత్తా, ఫిబ్రవరి 20: బెంగాలు ప్రధాని యగు సుహ్రావర్దీగారు నేటిరాత్రి ఢిల్లీ ఎక్స్‌ప్రెసు మీద పాట్నాకు పోవుచున్నారు. ఆచట బీహారు (రాష్ట్ర) ప్రధానితో బీహారునుంచి బెంగాలుకు పారిపోయి వచ్చిన శరణార్థులవిషయమై చర్చించుచు, వారిని తిరిగి బీహారు రాష్ట్రమునకు పంపివారికి తిరిగి తమనోటిపొలములను నివాసస్థలములను కల్పించుటకు బీహారు ప్రభుత్వము ఏమి చేయవలసినదో చర్చించుటకు సుహ్రావర్దీగారు పాట్నా పోవుచున్నారు.

"కాంగ్రెసు తాత్కాలిక ప్రభుత్వం"

సుహ్రావర్దీగారి హెచ్చరిక

కలకత్తా, ఫిబ్రవరి 20: బెంగాలు ప్రధాని సుహ్రావర్దీగారు నేటిరాత్రి ఢిల్లీ ఎక్స్‌ప్రెసు మీద పాట్నాకు పోవుచున్నారు. ఆచట బీహారు (రాష్ట్ర) ప్రధానితో బీహారునుంచి బెంగాలుకు పారిపోయి వచ్చిన శరణార్థులవిషయమై చర్చించుచు, వారిని తిరిగి బీహారు రాష్ట్రమునకు పంపివారికి తిరిగి తమనోటిపొలములను నివాసస్థలములను కల్పించుటకు బీహారు ప్రభుత్వము ఏమి చేయవలసినదో చర్చించుటకు సుహ్రావర్దీగారు పాట్నా పోవుచున్నారు.

ప్రకటనాంశాలపై కేంద్రప్రభుత్వ సభ్యులతో వేవెల్ సమాలోచన?

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19: బ్రిటిషుప్రధాని [illegible], భారతదేశ కార్యదర్శి లార్డు ఫెథిక్‌లారెన్స్, భారతదేశ విషయమై పార్లమెంటులో రేపే ప్రకటనలు [illegible] ఈ ప్రకటనలు యొక్క పూర్తి అర్థం వైస్రాయికి ముందస్తుగా తెలియబడేదనీ, వారు [illegible] ఇక్కడి రాజకీయ ప్రపంచమంతా తీవ్రదోలనలలో నిమగ్నమైయుంది. వైస్రాయి ప్రభుత్వ ప్రముఖులు ఈ ప్రకటనయొక్క సారాంశాన్ని తెలియజేసి ఉంటాడనీ, ఊహించడమూ వున్నది. బహుశా ఈ ప్రకటనయొక్క పాఠం న్యూఢిల్లీలో రేపు సాయంత్రం వెలువడవచ్చును. ఈ సందర్భంలో ఇప్పటికున్న వైస్రాయి తీసివేసి లార్డు వైస్రాయిని పెట్టడానికికూడా అవకాశం ఉన్నదని లండనులో ఊహించినట్లు జరుగుతున్నట్లు, రాత్రి బాగా పొద్దుపోయిన తరువాత ఢిల్లీకి వర్తమానం వచ్చింది. ఈ వదంతులలో కొత్త ఏమీలేదనీ, [illegible] కొలది మాసాలలోనూ ఈ వదంతే అనేక పర్యాయములు ప్రచారమైనదనీ, రాజకీయవర్గాలు అంటున్నవి. కాబట్టి [illegible] ప్రకటనలో వైస్రాయి స్థానం విషయం ప్రస్తావించబడితే, అది ఏ విధమైన ప్రాధాన్యత కలిగి వచ్చును. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ బల్దేవ్‌సింగ్, లియాకత్ అలీఖాన్ [illegible] గతవంకన్నర సంవత్సరాలు మాసంలో లార్డు వేవెల్ ఇంగ్లండువెళ్లినప్పుడే భారతదేశానికి కొత్తవైస్రాయి వస్తాడని వార్తలు బయలుదేరినై.

లార్డు వేవెల్ నియామకం యుద్ధసమయంలో చేసిన నియామకమనీ, శాంతి వేళలో సమయంలో 5 ఏళ్ల పాటు ఇతడే వైస్రాయిగా ఉండాలనే నిబంధన పాటించవలసిన అవసరం లేదనీ, విషయజ్ఞులంటున్నారు: వైస్రాయిగా వస్తేవుండు లార్డువేవెల్ భారతదేశ దృష్టినే వారిగా పనిచేసే యంత్రంలో ప్రధానకార్యకర్తడు ప్రాధాన్యతగల [illegible] ఉద్దేశ్యంతోనూ యుద్ధసమయములో ఈ రంగంలో భారతదేశమే ప్రధానకేంద్రం అవడంచేతనూ అతనిని దర్శించినానుకున్నదికి వైస్రాయిగా [illegible]. కాబట్టి ఇ

(2-వ పేజీ చూడుడు)

కొత్తవైస్రాయి

లండన్, ఫిబ్రవరి 19: రాయిటర్ రాజకీయ విలేఖరి ట్రేజర్ వైటన్ ఇలా వ్రాస్తున్నాడు:

ప్రాగ్దక్షిణ ఆసియారంగంలో ప్రధాన సేనాధిపతిగా పనిచేసిన అడ్మిరల్ లార్డు లూయీ మౌంట్‌బాటెన్ లార్డు వేవెల్ స్థానే భారతదేశంలో రాజప్రతినిధిగా నియమింపబడతాడని నేటిరాత్రి విశ్వసనీయవర్గాలు కదలనంత ప్రబలంగా ప్రచారమౌతున్నది. అయితే, ఈ వార్తలోని అధికార్థాలు [illegible] నిరాకరించినవి.

లార్డు లూయీ మౌంట్‌బాటెన్ మళ్ళీ [illegible] రాజప్రతినిధికి రిలీఫ్ అడ్మిరల్‌గా నియమించబడినదనీ, ఈ నియామకం ఏప్రిల్ నుండి ఆమలు జరుగుతుందనీ, లోగడ నవంబరులో నాకాశాఖలవారు ప్రకటించారు. మౌంట్‌బాటెన్ జనవరి 6 వ తేదీన మిలిటరీవారి [illegible] అభిప్రాయం సాంకేతికంగా [illegible] పదవీ [illegible] ఏ [illegible] ఒక [illegible] తిరిగాడు.

"కాంగ్రెసు పట్టుదలమత విద్వేషాలను హెచ్చించును

సుహ్రావర్దీగారి హెచ్చరిక

కలకత్తా, ఫిబ్రవరి 20: బెంగాలు ప్రధాని సుహ్రావర్దీగారు నేటిరాత్రి ఢిల్లీ ఎక్స్‌ప్రెసు మీద పాట్నాకు పోవుచున్నారు. ఆచట బీహారు (రాష్ట్ర) ప్రధానితో బీహారునుంచి బెంగాలుకు పారిపోయి వచ్చిన శరణార్థులవిషయమై చర్చించుచు, వారిని తిరిగి బీహారు రాష్ట్రమునకు పంపివారికి తిరిగి తమనోటిపొలములను నివాసస్థలములను కల్పించుటకు బీహారు ప్రభుత్వము ఏమి చేయవలసినదో చర్చించుటకు సుహ్రావర్దీగారు పాట్నా పోవుచున్నారు.

కూపను లేకుండా మిల్లుబట్టలు

పెద్దవారికి, చిన్నవారికి పరిపోవు రకరకముల గుడ్డలు, కోట్లు, పంచెలు, పాంటు, నిక్కర్లు, బ్రౌసులు, జంపర్లు - చౌకధరలకు కొరకును ఒకసారివచ్చి చూడండి.
(మద్రాసువచ్చేవ్యాపారస్థులకుమంచిఅవకాశము)

కమలాలయం
60, నార్తుటాంకు స్క్వేర్ ట్రిప్లికేన్, మద్రాసు.

ప్రకటన

నాక్లయింట్లయిన, ఆంధ్ర పేపరు మిల్స్ కంపెనీ లిమిటెడ్ డిటెంచర్ ట్రస్టీలు, 1947-వ సం॥ ఫిబ్రవరి 14-వ తేదీ శుక్రవారమునాడు, ఆంధ్ర పేపరు మిల్స్ కంపెనీ లిమిటెడ్, తని తయారీలు-ఫ్యాక్టరీలు - గిడ్డంగులు, స్టాకులు వగైరా, స్వాధీనపరచుకొన్నారని యిందుమూలముగ తెలియజేయనయినది.

డి. బి. తిలక్,
డిటెంచర్ ట్రస్టీల తరపు అడ్వొకేటు,
14-2-47. బొంబాయి.

అమ్మకము

మావద్ద చెరకు గానుగులు, మిమను గానుగులు, చమురుకాట్నములు, పప్పు కాట్నములు, పెల్లర్లు, పైపుబార్లు, ఎక్సుపెల్లరుపార్టులు, 22", 24", 25" పైజు ఫిల్టరు ప్రెస్సులు తయారుగానున్నవి.

వాటరు జాకట్లు, పిస్టనులు వగైరాలు, ఆర్డరు యిచ్చినచో సకాలములో తయారు చేసి యివ్వగలము.

ది నేషనల్ యింజనీరింగు వర్క్సు,
బోడే అప్పారావు, కాకినాడ.

టెండరు నోటీసు

బెంగాల్‌నాగపూర్ రైల్వే

1. 1-4-47 నుండి 31-3-48 తేదీ వరకు టిటిలాగర్ ఇంజనీరింగు జిల్లాలోని బి. ఎన్. రైల్వేమీది యీ క్రింది స్టేషనులలో శాలిక బొగ్గు కణికలేటుటకును, మరియు బూడిద ఎత్తివేయుటకును, నిర్ణీత పత్రములద్వారా సీలుచేయబడిన టెండరులు పిలువబడుచున్నవి. అవి బి. ఎన్. రైల్వే టిటిలాగర్, జిల్లా ఇంజనీరుగారి ఆఫీసులో 10-3-1947 మధ్యాహ్నము 12 గంటలవరకు తీసికొనబడి, అనాడే, అచ్చటనే బహిరంగముగా తెరవబడును.

స్టేషనులు	
మహాస్మండ్	మునిగుడ
ఖారియర్ రోడ్డు	తేరువలి
కసింగ	గూడూడ
లంజిగర్ రోడ్డు	సీతానగరము
విజయనగరము	కోటబొమ్మాళి
	పూసి

2. నగదుగా పెట్టు 1-కి మూడులక్షలు మాత్రము చెల్లించి టిటిలాగర్ బి. ఎన్. రైల్వే, జిల్లాఇంజనీరుగారినుండి టెండరు పత్రములు, కంట్రాక్టుమరియు మున్నగునవి బడయవచ్చును. టెండరుపత్రములకు చెల్లించిన సొమ్ము వాపసుచేయబడదు.

3. కిడ్డర్ పూర్ లోని బి. ఎన్. రైల్వే ఫైనాన్షియల్ అడ్వయిజరు అండ్ చీఫ్ అకౌంట్సు ఆఫీసరుగారిచద్దగాని లేక బి. ఎన్. రైల్వేమీది ఏస్టేషనుమాస్టరుయద్దగాని కరెన్సీ నోట్లుగగాని లేక నగదుగగాని 25 రూపాయలు మాత్రము ధరావతు పైకముక్రింద చెల్లించవలెను. రెండోతరగతిలో డిపాజిట్టు ఏస్టేషనుకొరకు చేయబడినదీ, పనిపేరు తెలియచేయుచు సొమ్ముతోపాటు నొకయుత్తరమును గూడ స్టేషను మాస్టరు కీయవలెను. అత డిచ్చిన రసీదును చూపి టెండరును పంపవలెను.

తునికి ఆకు (బీడీఆకు) వేలము

బీడీవర్తకులకు మంచితరుణము. పోటీయేకదు

సి.యస్. నెం 467 రు 1922 మద్రాసు హైకోర్టు దాఖలా యి. పి. నెం 118/రు 1935 లో తూర్పు గోదావరిజిల్లా జడ్జీ రాజమండ్రి వారి ఆజ్ఞప్రకారమునుసరించి భద్రాచలం సుపీరియర్ ప్రాంతపు యిటరీ యెస్టేటులోని 94 రయితువారీ, ఇజారా గ్రామములలోని సమారు పదివేల యకరముల దుబాటీ (బంజరు) భూములబహిరంగ వేలమునకు (బీడీ) ఆకులను 1-3-1947 మొదలు 31-10-47 వరకు ప్రోగుచేసికొని, రవాణా చేసుకొను హక్కు-భద్రాచలంలో యెస్టేటు రిసీవరుగారివల్ల వారి ఆఫీసులో 28-2-47 తేదీన మధ్యాహ్నము 3 గంటలకు వేలము జేయబడును. గత 1946 సంవత్సరములో యెస్టేటుకు యీ బాపతు రాబడి రు 3600/- వేలపు వరకులు మొదలైన విషయములు రిసీవరుగారినుండి తెలుసుకొనవచ్చును. టెండర్లు కూడ పంపుకొనవచ్చును.

భద్రాచలం 28-1-47 | రిసీవరు. యస్. పి. వెంకటాచార్,

గంటల పంచాంగం

వ్యయ సం॥ మాఘ బ॥ అమా॥ 1947వం॥ ఫిబ్రవరి 21 శుక్రవారం
సూ॥ అస్త॥ ఉ 7.29 శత తె 5-8 వర్జ్యం ప 11-32 ల 1-18 మ.

ఫాల్గుణమాసము
శు॥ ప్రథమ ఫిబ్రవరి 22 శనివారం
శ॥ ప్రథమ ఉ 8-0 పూభా తె 5.53 వర్జ్యం ప 11 44 ల 1-28 మ.

ఆంధ్రపత్రిక

వ్యయ సం॥ మాఘ బ॥ అమా॥
శుక్రవారము

గాంధిజీ సలహా

బెంగాలునందు హిందూముహమ్మదీయ సామరస్య మేర్పరచనాలుగు మాసములుగా గాంధిజీ తన యావచ్ఛక్తిని ధారపోసి విశ్వప్రయత్నము చేయుచున్నాడు. కాని ఆయన కృషికి తగినంత ఫలితము కలుగుటలేదు. లీగు ప్రముఖులు చేసిన విషమప్రచార మూలమున అధికసంఖ్యాకులైన ముస్లిముల దృక్పథమున విశేష పరివర్తన మేర్పడలేదు. దీనికి బెంగాలురాష్ట్ర ప్రభుత్వ సహాయ నిరాకరణవైఖరి మూలమని రోజు రోజు వ్యక్తమగుచున్నది. హిందువులకు విశ్వాసము కలిగించునట్లుగ ఆ ప్రభుత్వము ఒక్క సందర్భమున కూడ వ్యవహరించలేదు. దుండగీండ్రను శిక్షింపఫూనుకొనలేదు. గాంధిజీ చేసిన సూచన దేనినీ లక్ష్యపెట్టలేదు. అల్పసంఖ్యాకులైన హిందువుల యెడ లీగు ప్రభుత్వము సహృదయతను వెల్లడించునను ఆశ ఆయనకు పోయినట్లున్నది.

బహుశః ఆ నిరాశ ఫలితమే "అధికసంఖ్యాకులు ప్రతికూలముగా నున్నపుడు, పరిహారమిచ్చిన అల్పసంఖ్యాకులు మరొక ప్రాంతమునకు వెడలిపోవచ్చును." అనుటకు కారణము. లేనియెడల గాంధిజీ ఇట్టి అసాధారణ ప్రకటనను చేసియుండడు. లీగు ప్రభుత్వముగాని, అధికసంఖ్యాకసంఘముగాని (మహమ్మదీయులు) పరిహారమిచ్చిన హిందువులు మరొక ప్రాంతమునకు వలసపోవలెననుప్రతిపాదన అంగీకారమా అనుప్రశ్నకు సహాధానముగనే ఆ మాట చెప్పియుండెను. తన సత్యాగ్రహ సిద్ధాంతము ననుసరించే దానిని అంగీకరించితినని పేనె.

అల్పసంఖ్యాకులుండుట అధికసంఖ్యాకులు సహించనపుడు ప్రభుత్వము ఏమి చేయగలదని "అధికసంఖ్యాకులు తమ అభిప్రాయమును బలాత్కారముగ మార్చుకొనునట్లు చేయకూడదను"టయే గాక, "అల్పసంఖ్యాకుల రక్షణను ఆయుధశక్తితో సాధించుటకు పూనుకొనకూడదు." అని చెప్పెను.

ఇది బెంగాలు పరిస్థితి ఇకమారదను ఆశను నిరాశాభావమునకు అనుకూలనాదముగ నున్నది గాని, ఒక సిద్ధాంతముగ లేదు. ఆయన సత్యాగ్రహ సిద్ధాంతమును కూడ అనుసరించలేదు.

సిద్ధాంతరీత్యా ఎటులున్నప్పటికి పరిహారము పుచ్చుకొని మరొక ప్రాంతమునకు వలసపోవుట ఆచరణయోగ్యముకాదు. పోదలచినవారిని ఇతర ప్రాంతములవారు ఆహ్వానించెదరని నమ్మక మేమున్నది? అంతేకాక తరతరములనుండి ఒకచోట నివసించెడివారు, పరిహారమును పుచ్చుకొని తమ నివాసములను వదలిపోవలెననుట సామాన్యమైనదికాదు. బెంగాలు హిందువులు కోరునది సామాన్య పౌరరక్షణహక్కులేగాని మరేదీ కాదు. అవి వారికి లభింపజేయుటకు ప్రభుత్వము బలప్రయోగము చేసినను తప్పకాకపోవుటయే గాక, ధర్మముకూడను. అల్పసంఖ్యాకులను కాపాడుట ప్రతి నాగరిక ప్రభుత్వ ప్రాథమికధర్మము. అది నిర్వర్తింపలేనినాడు అధికారమునుండి వైదొలగమనుట తప్ప గత్యంతరములేదు. గాంధిజీ ఈ విషయమును బెంగాలు లీగు ప్రభుత్వమునకు చెప్పియుండవలసినది.

పరిహారము పుచ్చుకొని వలసపోవలెననునది అధికసంఖ్యాకులు వలదన్న అన్ని రాష్ట్రములలోని అల్పసంఖ్యాకులకు వర్తించునని గాంధిజీ చెప్పెను. దీని ఫలితము భారత రాజకీయములందు ఏవిధముగ నుండునదీ చెప్పుట కష్టము. జనాభా మార్పిడి జరుగవలెనని జిన్నాగారు ఇదివరకు సూచించియుండిరి. పరిహారమిచ్చినప్పటికీ అది నవ్యమైన మార్గమని ఇపుడైననూ గాంధిజీ విశ్వసించుచున్నాడనుటకు వీలు లేదు. మొన్ననే అనాదిగ నున్నవారు తమ గృహములను వదలి నేడు పోజాలరని చెప్పియుండెను. కాబట్టి బెంగాల్ ప్రభుత్వ వైఖరే ఆయన ప్రకటనకు కారణమై యుండవలెను. అది పైకి కనువడినంత సులభముగ గాక, చాలా అంతరార్థముతో కూడియున్నది. పరిహారము పుచ్చుకొని వలస ప్రారంభమైన అది బెంగాలు రాష్ట్రముతో ఆగదు. దాని ఫలితము అన్ని రాష్ట్రములందు కలుగగలదు. ఈ సత్యమును లీగు గ్రహించవలసియున్నది. బెంగాలు హిందువులు వలస పోవలిసి వచ్చిన ఇతరరాష్ట్రములందు అల్పసంఖ్యాకులుగానున్న ముస్లిములు కూడ ఇతర ప్రాంతములకు పోవలసి వచ్చును. బెంగాలు ప్రభుత్వము పరిహారమిచ్చి హిందువులను పంపుటకు అంగీకరించిన ఆ అస్త్రము ఎదురుతిరిగి తమకు తగులునని వీరు గుర్తించుట మంచిది. కాబట్టి లీగు, వారి మంత్రి వర్గములు, అల్పసంఖ్యాకుల యెడ తమ వైఖరిని విస్పష్టముగ తెలియచేయవలసియున్నది. బెంగాలు ప్రభుత్వము తన అసందిగ్ధ, అశ్రద్ధ వైఖరిని మార్చుకొనుటకే గాంధిజీ ప్రకటన ఉద్దేశింపబడినది.

స్టర్లింగు నిల్వల పరిష్కారము

"యుద్ధకృషి లెక్కకు రావలెను"

డాల్టన్ ప్రకటన

లండన్, ఫిబ్రవరి 18: "స్టర్లింగు నిల్వల బాకీ పరిష్కారం విషయమై జరిగే సంప్రదింపుల సందర్భంలో, యుద్ధనిర్వహణకు యే దేశం ఎంతకృషి చేసిందో అన్న విషయాన్ని గమనించాలి" అని బ్రిటిషుప్రభుత్వ కోశాధ్యక్షుడు డా॥ హ్యూడాల్టన్ యివ్వాళ కామన్సు సభలో ప్రకటించాడు.

చైనాలో రెండు కమ్యూనిస్టు పటాలాల ఓటమి

నాంకింగ్, ఫిబ్రవరి 19: దక్షిణ షాంటంగ్ రాష్ట్రంలో రెండు కమ్యూనిస్టు పటాలాలను చైనా ప్రభుత్వసేనలు పూర్తిగా ఓడించివేసినవని చైనా ప్రచారశాఖామంత్రి పెంగ్ హుయూపై ప్రకటిస్తున్నాడు.

పంజాబు హర్తాళ్

(1-వ పేజి తరువాయి)

బాకీకి ప్రాతిపదికగా గవర్నరుగారికి క్రింది మరకులు తెల్పినట్లు తెలియుచున్నది:

1 రాష్ట్రమంతటను పారదర్శకపు హక్కులమీది నిర్బంధము లన్నిటినీ తొలగించవలెను.

2 పంజాబ్ ప్రజారక్షణ ఆర్డినెన్సు తొలగించి దానికిబదులు శాసనసభద్వారా చట్టము ఏర్పరచవలెను.

3. పంజాబ్ ముస్లింలీగ్ ఉద్యమసందర్భమున అరెస్టుకాబడిన ముస్లింలీగ్ నాయకులను విడుదలచేయవలెను.

క్వాజా నాజీముద్దీన్ పంజాబ్ ముస్లింలీగ్ ముందుగా ఇచ్చిన మరకులే ప్రభుత్వం అంగీకరించాలనీ, అయినా ప్రభుత్వం తెలిపిన మరకులను, జైలులో ఉన్న లీగ్ నాయకులు అమోదించనిదే ఎట్టిపరిస్థితిగాని సాధ్యపడదు గనుక, వారికి పంపవలెననియు, గవర్నరుగారిని కోరినట్లు తెల్పుచున్నారు.

ముస్లింలీగ్ నాయకుల విడుదలకు ప్రభుత్వంమధ్యస్థులు మార్దానికి యత్నిస్తున్నదని అని నేటిరాత్రి పంజాబ్ ప్రధాని సర్ ఖిజర్ హయాత్ ఖాన్ తివానా గారు తెల్పారు.

డాక్టర్ ఉమాహయత్ మాలిక్ గారి దర్శనమువుతుందని తలచి విద్యార్థులు, ఇతరులు దాదాపు వెయ్యిమంది హైకోర్టులో గుంపుగూడిరి. అమృతసరంలో గత సాయంత్రం దాదాపు రెండువేలమంది సమావేశమై, ఊరేగింపుగా బయలుదేరి 'డి' డివిజన్ పోలీస్ స్టేషను ముందు ప్రతికూల ప్రదర్శనముజరిపిరి. డ్యూటీలో ఉన్న పోలీసు ఆఫీసర్ల మీద రాళ్ళు, రబ్బలు రువ్విరి. బాష్పవాయువు ప్రయోగంతోను, లాటీఛార్జీతోను ప్రదర్శకులు చెదిరిపోయిరి.

టాలియానాలో 6 వ తేదీన ఒకగుంపు జిల్లా జైలుమీదికి వెళ్లి జైలుగేటు బలవంతముగా తెరచుటకు యత్నించిరి. గుంపులోని జనము విసరిన రాళ్లవలన వార్డరులనేకులు గాయపడిరి. పోలీసువారు గుంపును చెదరకొట్టిరి. నిన్న 18 మంది సాయుధులతోకూడిన ఊరేగింపు ఒకటి జరిగినది. సాయుధులు అరెస్టుచేయబడిరి. ఇంకొక రాడీ ఊరేగింపు కోర్టులను ముట్టడించ ప్రయత్నించిరిగాని బాష్పవాయు ప్రయోగమువలన విఫలమైనది. వారు తిరిగి రైలు స్టేషనుకు వెళ్లి బొంబాయి ఎక్స్‌ప్రెసును ఆపిరి. తతితరముగాకూడ అసహ్యముగా ప్రవర్తించిరి.

లాహోర్, ఫిబ్రవరి 18: పంజాబు ముస్లిం లీగ్ పార్లమెంటరీ బోర్డు కార్యదర్శి రాజావారి మొహమ్మదుగారు నేడు మధ్యాహ్నం పంజాబ్ అసెంబ్లీ చేంబర్ వెలుపల అరెస్టుచేయబడిరి.

ఇండొనీషియా చర్చల ప్రతిష్టంభన

రిపబ్లికన్ ప్రతినిధి అభిప్రాయాలు

బెటావియా, ఫిబ్రవరి 19: ఇండొనీషియా, డచ్చి ప్రతినిధుల రాజ్యాంగ సంప్రతింపులలో ప్రస్తుతం ప్రతిష్టంభన ఏర్పడియున్నది. ఈ ప్రతిష్టంభనా పరిష్కారానికి డచ్చివారు కొన్ని ప్రతిపాదనలు చేశారనీ, వాటిని ఇండొనీషియనులు ఆమోదించలేక పోయినారనీ ఇండొనీషియా రిపబ్లికన్ ప్రభుత్వప్రతినిధి ఒకడు బటేవియాలో బయట పెట్టాడు. ఇది డచ్చి న్యూస్ ఏజెన్సీ అధికారపూర్వకంగా తెలుపుకున్నవార్త.

"డచ్చి విదేశశాఖామంత్రి జాన్ జోంకమన్ పంపిన ఆహ్వానాన్ని ఇండొనీషియన్ ప్రతినిధులు ఆమోదించినట్లయితే, దీర్ఘ సంప్రతింపులు జరపవలసిన అవకాశం ఏర్పడుతుంది. రాజ్యాంగ సంబంధమైన ఏ జోక్యాలను, సవరణలను ప్రతిపాదించినప్పటికీ వాటిని డచ్చి పార్లమెంటులో పెట్టవలసివస్తుంది. కాబట్టి వివాదగ్రస్తమైన అంశాలు ఇప్పటిలో తేలకన్నమాట." అని కూడా రిపబ్లికన్ ప్రతినిధి అభిప్రాయపడుతున్నాడు. "డచ్చి కమిషన్ జనరల్, సెదరెండ్సు ప్రభుత్వము ఇండోనీషియన్ల అపేక్షణలను అంగీకరించినప్పటికీ డచ్చివారు పార్లమెంటరీ తతంగాన్ని జరిపితేనేగాని వాటికి అధికార ముద్రవుండదనే విషయం మరచిపోకూడదు."

ఇండోనీషియాలోని 62000 మంది డచ్చిసేనలపై బ్రిటిషు ఆయుధాలు లభ్యమైనట్లు బ్రిటిషుయుద్ధశాఖ కార్యదర్శి బెవిన్ నేడు బ్రిటిషు శాసనసభలో ఒకప్రశ్నకు సమాధానమిస్తూ తెలియజేశాడు. ఇంకా 19000 మంది డచ్చిసేనలకు కూడా బ్రిటన్ ఇదేమాదిరి ఆయుధాలను ఇవ్వబోతున్నదట.

ఢిల్లీలో బర్మా రాయబారి

రంగూను, ఫిబ్రవరి 19: బర్మా గవర్నమెంటు తరపున ఢిల్లీలో ఒక రాయబారి నియమించబడునని, అధికారపూర్వకముగా తెలియుచున్నది. భారతదేశంలో బర్మా తరపున ప్రేము కమిషనరు (వస్తుత ప్రతినిధి) కూడా నియమించబడును.

లండన్‌ఢిల్లీవదంతులు

(1-వ పేజి తరువాయి)

వైదొలగుతామని తెలుపుతూ హైక్రూ వైస్రాయికి మరొకలేఖ పంపాడు. అందులేఖ శేషు బ్రిటిషు ప్రభుత్వం చేయుచున్న ప్రకటన కాంగ్రెసు వైస్రాయికి పంపిన లేఖలకే ఎక్కువ సంబంధించి ఉంటుందని తెలుస్తోంది.

ప్రభుత్వ ప్రతిపక్షనాయకుడు విన్‌స్టన్ చర్చిల్, అట్లీ ప్రకటనలోని మరకులను గురించి ప్రశ్నలు వేస్తాడని, భారత సమస్యపై సభ్యులకున్న శ్రద్ధనుబట్టి, యీ ప్రశ్నకాలం చాల దీర్ఘంగానే ఉండవచ్చని భావిస్తున్నారు. శేషటి ప్రకటనపై, కామన్సు, లార్డ్సు సభల చర్చ పెట్టాలని సభ్యులు కోరితే ప్రభుత్వం అంగీకరించవచ్చు. కాని ఈ చర్చ వెంటనే ప్రారంభమైతుందో లేక కొంతకాలమైన తరువాత జరుగుతుందో యిప్పుడే చెప్పలేనంపడదు. అట్లీ ప్రకటనపై కలిగే అభిప్రాయాలమీద యిది ఆధారపడిఉంటుంది.

ప్రకటనతో పాటు శ్వేతపత్రం

లండన్, ఫిబ్రవరి 19: భారత దేశం విషయమై బ్రిటిషు ప్రధాని అట్లీ శేషు పార్లమెంటులో చేయనున్న ప్రకటనలోని విషయాలను ఏమాత్రమూ దాటవడనివ్వకుండా అతిరహస్యంగా ఉంచుతున్నారు. పార్లమెంటులో ఉపన్యాసం జరిగిన వెంటనే ఈవిషయమై ఒక శ్వేతపత్రంకూడా వెలువడుతుంది. భారతదేశ రాజ్యాంగ పరిస్థితిలో ఏర్పడిన విషమ పరిణామాలను సత్వరమే అరికట్టడానికి బ్రిటిషు ప్రభుత్వం జరూరుగా ప్రయత్నించేయనున్నది. ఈ ప్రయత్నమేమిటో శ్వేతపత్రంలోనూ, ఉపన్యాసంలోనూ వివరించ బడుతుంది. ప్రభుత్వం ప్రతిపాదించనున్న మార్గం సఫలంకావాలంటే భారతదేశంలోని రాజకీయ పార్టీలు సంయుక్త బాధ్యత వహించడం అవసరమౌతుందని సూచనగా తెలుస్తున్నది. రాజ్యాంగపరిమత్తులో ముస్లింలీగు పాల్గొనని నిరాకరించడం రాజ్యాంగ పురోగమనానికి తీవ్రమైన ప్రతిబంధకమే నన్న విషయం అక్కడి రాజకీయ పరిశీలకులు సంపూర్ణంగా గ్రహించారు. అయితే, ఈ ప్రతిష్టంభనను అధిగమించడానికి బ్రిటిషు ప్రభుత్వం ప్రతిపాదించ నున్న పద్ధతి ఏమిటి? అన్న విషయమును గురించి జోస్యం చెప్పడానికి వారు సంకోచిస్తున్నారు.

బ్రిటిషు ప్రధానిచేసే ఉపన్యాసములోనూ, ప్రకటనలోనూ ఏయే ప్రతిపాదనలు జరిగినప్పటికిన్నీ, కన్సర్వేటివు నాయకుడు విన్‌స్టన్ చర్చిలు, అతని సహచరులూ, పరిస్థితి నంతనూ సమగ్రంగా సవివరంగా పరిశీలించ గోరుతారనడంలో సందేహం లేదు.

బ్రిటిష్‌పత్రికలలో వార్తలు

లండన్, ఫిబ్రవరి 19: రాజ్యాంగ పరిషత్తులో ముస్లింలీగు పాల్గొనని నిరాకరించిన కాబట్టి, లీగు సభ్యులు తాత్కాలిక ప్రభుత్వంలోంచికూడా వైదొలగవలెనని కాంగ్రెసుపార్టీవారు సవాలుచేసిన పిమ్మట భారతదేశంలో ఏర్పడిన విషమపరిస్థితిని గురించిన వార్తలను బ్రిటిషుపత్రికలు ఇవాళ మొదటి పేజీలో సదరుగా ప్రచురించినవి. డెయిలీమిరర్ అనేపత్రిక భారతదేశంలో అంతర్యుద్ధ నివారణకై మంత్రి వర్గమయొక్క అంతిమ ప్రయత్నం" అనే రెండు కాలమ్‌ల శీర్షిక ఇచ్చింది. ఈ శీర్షిక క్రింద ఆ పత్రికయొక్క రాజకీయ విశేషిణి ఇలావ్రాశాడు:- భారతదేశంలో సంభవిస్తున్న విపరీత పరిణామాలనుగురించి బ్రిటిషు ప్రజలు శ్రద్ధగా ఆలోచన చేస్తున్నది. బ్రిటిషు పాలనను భారతదేశంనుంచి ఖాళీచేయవలసిన అవసరం ఏర్పడకుండా, అంతర్యుద్ధానికి దారితీయగల ఈ ప్రతిష్టంభనను వెంటనే అరికట్టడానికి మంత్రివర్గం భగీరథప్రయత్నం చేస్తున్నది"

డెయిలీ హెరాల్డు వార్త

"అన్నిపక్షాల అంగీకారం మీదనే పనిచక్కార్యక్రమం జయప్రదంగా సాగగలదని, భారతదేశంలో ఏ ప్రాంతాలపైనూడా వాటిఅభీష్టానికి వ్యతిరేకంగా ఉండే రాజ్యాంగ వ్యవస్థను బలవంతంగా తగ్గమని లోగడ దేశంబరులో బ్రిటిషు ప్రభుత్వం చెప్పినదాన్నే యిప్పుడు పునశ్చరణ చేయడం తప్ప వేరేమీ జరగదని నేను తెలుసుకోగలిగాను." అని డెయిలీ హెరాల్డు విశేషిణి వ్రాస్తున్నాడు.

వేవెల్ సమాలోచన

(1 వ పేజి తరువాయి)

ముఖ్యంగా యుద్ధాన్ని దృష్టిలో ఉంచుకొని చేసిన నియామకమేగాని, మామూలు పద్ధతిన చేసిననియామకంగాదు. రాజ్యాంగ పరివర్తనం జరుగుతున్న ఈ క్లిష్ట సమయంలో కూడా తాళ్లు వైస్రాయిగా ఉన్నందున ఆతడు ఇంతవరకూ ఎలాగోనెట్టుకుంటూ వచ్చాడు. ప్రభుత్వం చేయబోయే ప్రకటన, వైస్రాయి కుమార్తెయొక్క వివాహమూ రెండూ ఒకేరోజున జరగనున్నవి. వివాహానికి తాత్కాలిక ప్రభుత్వ సభ్యులన్నూ ఇంకా మరికొందరుండ ప్రముఖులైన అతిథులున్నూ హాజరౌతారు.

రాష్ట్రసంఘానికి సర్వాధికారం ఉన్నది

శ్రీ కాళేశ్వరరావుగారికి శ్రీవిశ్వనాథంగారిసమాధానం

శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారికి సమాధానంగా శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు ఇల్లా వ్రాస్తున్నారు:

శ్రీ కాళేశ్వరరావుగారు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘానికి మెంబరుకు అదేళ, ఇవ్వడానికిగాని, క్రమశిక్షణచర్య తీసుకోండుకు హక్కులేదని చెప్పిన ఉత్తరాన్ని చూశాను. వారు శాయశక్తికి ప్రాయకుండా పత్రికలకు ఆ ఉత్తరాన్ని వ్రాశారు వీరికి శాయకుండతో చెప్పవలసినవి నాయకులతో సంప్రదించకుండా పత్రికల్లో వ్రాయడం ఈ మధ్యన చాగా అలవాటైంది. ఇది పార్టీయొక్క నియమాలకి గాని, బలానికి భంగకరమని వీరికి తెలియదనేనను అనుకోను. అది అలా ఉంటూండగా వీరు వ్రాసినదాన్లో, వీరు చెప్పేవాదంలో బలం అపజేశేను. ఈ రోజున ఎన్నికలు వస్తే వీరు అభ్యర్థిత్వం కోసం ఎవరికి దరఖాస్తు పెడతారు? ఏసంఘానికిఅభ్యర్థిగా పెట్టి ఎన్నుకోబడిన తర్వాత మీ ఆదేశానుసారం నడచుకుంటామని ఏ సంఘానికి మాట ఇచ్చాడు? ఏసంఘానికి మాట ఇవ్వాలి? ఏసంఘం యొక్క నిశ్చయపలుకుబడిపైని వీరి అభ్యర్థిత్వం స్థిరమైంది? ఎన్నికలలో జయం కల్గింది? ఒక్కమాటగా ఇవన్నీ మరిచిపోయి హైకమాండు హైకమాండు అని పదిమార్లు అని వీరు ఎవరికి మభ్యపెట్టదలచుకున్నారు? ఇటువంటివారిలు ఇటువైపైన మాటివేస్తే పెద్దలైనవారియెడల మా గౌరవం మిగిలి ఉంటుంది.

1939 సం॥లో అ. భా. కాం. సంఘంవారు కాంగ్రెసు ప్రభుత్వాలను పత్రికల్లో కాంగ్రెసుసభ్యులు విమర్శించకూడదు అని తీర్మానం చేశారు. అది ఇంకా నిలచి ఉంది. ఈ మధ్యన తదనుసారంగానే కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కృష్ణదాసనీగారిచ్చినసర్క్యులరులు వీరు గమనించే ఉంటారు. రాష్ట్ర కాంగ్రెసు సంఘంవారికే అసలు అధికారంఅంతా ఉన్నట్లున్నూ, రాష్ట్రసంఘం చర్యజరకడంలో క్రమ విరుద్ధముచేస్తేనే సర్దుబాటుకు హైకమాండుంటాడుగాని, మిగిలిన హక్కు యావత్తూ డా రాష్ట్రసంఘుదే అని శ్రీ పంతులుగారు తెలుసుకోవాలని నా ప్రార్థన. ఇది వరలో కేంద్రశాసనసభసభ్యుడైన ఒకరిపై చర్యతీసుకో వలసిందని హైకమాండుకు వ్రాసినపుడు ఇది రాష్ట్ర కార్యవర్గానికి సంబంధించినదని హైకమాండువారు చెప్పిన నిర్వచనంగూడా రాష్ట్రసంఘ కాగితాల్లో ఉన్నది. పంతులుగారికి గూడా తెలిసేఉన్నదని నా నమ్మకం. వీటన్నిటికి తోడు రాష్ట్రసంఘంవారు చెప్పిందేమిటి అపజే వినదలచుకోలేదని ఈ ఉత్తరంలో గట్టిగా ఉద్ఘాటించడం యెంత సంభవంగా ఉన్నదో చదువరులే గ్రహింతురుగాక! అసెంబ్లీలో కాంగ్రెసు సభ్యులతోపాటు, హరిజనులకు, క్రమశిక్షణ తీసుకున్నాక కాంగ్రెసేతర సభ్యునిగా కూర్చొనటానికి భాగాల్లో రెండు పంక్తులు కూర్చొవాలి అని గాని కాంగ్రెసు కార్యక్రమానికి వ్యతిరేకంగా పోతే చర్య తీసుకోడానికి రాష్ట్ర సంఘానికే హక్కు ఉంది. ఇటువంటి వ్యవహారాలు రాష్ట్రసంఘ అధ్యక్షునికిగాని, నాయకునికి గాని వ్రాయడం, మాట్లాడడం పెద్దలు ఆమోదించిన పద్ధతి. మందుపత్రికలకెక్కడం ఎవరికీ మంచిదికాదు.

తాత్కాలికప్రభుత్వ సభ్యులకు మహాత్ముని లేఖ

అల్యూనా (తిప్పేరా), ఫిబ్రవరి 19: తాత్కాలికప్రభుత్వ సభ్యులు నుచేతా, మహాత్ముడు నుచేతా కృపలానీద్వారా ఒక లేఖను పంపినట్లు యిక్కడ భావిస్తున్నారు.

నుచేతా కృపలానీ లేఖ బెల్లుండిలో బీహారుకు బయలుదేరుతుంది. ఈమె తనతో పాటు మహాత్ముడిచ్చిన లేఖను తీసుకొని వెడుతుంది.

నిన్న మధ్యాహ్నం కృపలాని మహాత్ముని కలుసుకొని దాదాపు 2 గంటలసేపు సంభాషించింది.

బెలూచిస్థాన్ కొండజాతి సంస్థ కాంగ్రెసులో చేరెను

క్వెట్టా, ఫిబ్రవరి 19: బెలూచిస్థాన్ కొండజాతి సంఘం ఒకటి అంజుమాన్-వతన్ అనే జాతీయసంస్థలో చేరిపోయింది. ఈ అంజుమాన్ సంస్థ భారత జాతీయ కాంగ్రెసుకు అనుబంధసంస్థ. సర్దార్ ఆలీ అహమ్మద్ ఖాన్‌గారు (బెలూచీ కొండజాతి నాయకుడు) వారి కుటుంబీకులు ఐదుగురు అంజుమాన్ ఇవతన్‌లో సభ్యులైనారు. యు. ప్రె.

చెన్నపురి, ఫిబ్రవరి 20: కోయంబత్తూరు మిల్లు యజమానులూ, కార్మికుల తరపున కామరాజ్ నాడారుగారు మిల్లు కార్మికుల సమ్మెనుగూర్చి నేడు ప్రధాని ప్రకాశంగారితో చర్చించిరి.

మహాత్ముని పర్యటన: రెండో పట్టం

నుచేత కృపలానీగారి అభిప్రాయం

(స్వకీయ విలేఖరి)

బ్రహ్మపూర్, ఫిబ్రవరి 19:

